www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -222 ఆదివారం 29 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

వికసిత భారత్‌కు వర్సిటీలే పునాదులు

విద్య, పరిశోధన, ఆవిష్కరణలతో దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి: గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా



వరంగల్, నవంబర్ 29 (ప్రజావినికిడి): వికసిత్ భారత్2047 లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య అనేది కేవలం పట్టాలు పొందడానికి మాత్రమే కాకుండా సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులను తీర్చిదిద్దే సాధనంగా ఉండాలని పేర్కొన్నారు. శనివారం హన్మకొండలో కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిం చారు. 50 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని పూర్తి మిగతా2లో...



లోక్‌సభ స్థానాల పెంపునకు ఇండియా కూటమి వ్యతిరేకం

- ప్రస్తుత సీట్ల సంఖ్యను కొనసాగించాలి.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇప్పుడున్న స్థానాల్లోనే అమలు చేయాలి

న్యూఢిల్లీ, నవంబర్ 29 (ప్రజావినికిడి): లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్యను యథాతథంగా కొనసాగించా లని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఇప్పుడున్న స్థానాల్లోనే అమలు చేయాలని, రాష్ట్రాల వారీగా లోక్‌సభ సీట్ల పంపిణీని మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలని మూడు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో శనివారం జరిగిన ఇండియా కూటమి నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 30 నుంచి ప్రారంభం మిగతా2లో...

లోక్‌సభలో భారీగా పెరగనున్న

ఎంపీ స్థానాలు

- 543 నుంచి 816కు చేరనున్న సీట్ల సంఖ్య.. తెలంగాణలో 17 నుంచి 26కు, ఏపీలో 25 నుంచి 38కు పెంపు ప్రతిపాదన



న్యూఢిల్లీ నవంబర్ 29 (ప్రజావినికిడి): దేశ పార్లమెంటరీ రాజకీయాల్లో కీలక మార్పులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా లోక్‌సభ స్థానాలను ప్రస్తుతమున్న 543 నుంచి 816కు పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ శనివారం రాష్ట్రాల వారీగా పెరగనున్న ఎంపీ స్థానాల వివరాలతో కూడిన మ్యాప్‌ను వెల్లడించారు. మొత్తం 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనతో దేశవ్యాప్తంగా మరో 273 స్థానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రతిపాదన అమలైతే తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 26కు పెరగను న్నాయి. అంటే రాష్ట్రానికి అదనంగా తొమ్మిది స్థానాలు లభించనున్నాయి. మిగతా2లో...

ఇందిరమ్మ ఇళ్లకు నాణ్యతా భరోసా

- ప్రతి టవర్ వద్ద ఫిర్యాదుల పెట్టె.. నిర్మాణ పర్యవేక్షణ బాధ్యత 'రెరా'కు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



శాస్త్రీయ సాగుతోనే

రైతుకు లాభాలు

- వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి, ఆధునిక యంత్రాల వినియోగంపై అవగాహన పెంచుకోవాలి: మంత్రి సీతక్క



దేశానికి ఆదర్శంగా ఖేలో

ఇండియా క్రీడలు

- పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదు.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్, నవంబర్ 29 (ప్రజావినికిడి): తెలంగాణలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా నిర్వహించాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశిం చారు. శనివారం గచ్చిబౌలి స్టేడియంలో వివిధ జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోటీల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా క్రీడలతో తెలంగాణ పేరు దేశవ్యాప్తంగా మారుమోగాలని ఆకాంక్షించారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఈ పోటీల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్లకు పూర్తి స్వేచ్ఛతోపాటు అవసరమైన నిధులు అందిస్తున్నామని, అదనపు నిధులు అవసరమైతే సమకూర్చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్రీడా వేదికలు, సామగ్రి, క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూ డదని స్పష్టం చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులను పార్టీలకతీతంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. పోలీసు, మున్సిపల్, విద్యా శాఖలతోపాటు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మిగతా2లో...

డీలిమిటేషన్‌కు బీఆర్ఎస్ పచ్చజెండా

- దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యానికి రక్షణ ఉంటేనే మద్దతు.. తెలంగాణలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెంపు: కేటీఆర్



హైదరాబాద్ నవంబర్ 29(ప్రజావినికిడి): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రస్తుతం ఉన్న 24 శాతం ప్రాతినిధ్య వాటాకు ఎలాంటి నష్టం జరగకుండా రక్షణ కల్పించాలన్న తమ ప్రధాన డిమాండ్‌కు తాజా ప్రతిపాదనలో భరోసా లభించిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేస్తారని స్పష్టం చేశారు. డీలిమిటేషన్‌పై పార్టీ వైఖరి మొదటి నుంచీ స్పష్టంగానే ఉందని

మిగతా2లో...

21 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక

- జగ్గారెడ్డి ఇంటికి హరీశ్‌రావు.. నూతన వధూవరులకు ఆశీర్వాదం.. భేటీలో రాజకీయ కోణం లేదన్న కాంగ్రెస్ నేత



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

లోక్‌సభ స్థానాల పెంపునకు ఇండియా కూటమి వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, అయితే వాటిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం సరికాదని ప్రతిపక్ష నేతలు స్పష్టం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ప్రస్తుత స్థానాల పరిధిలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపాదిత బిల్లును ఓడించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని నిర్ణయించారు. పార్లమెంట్‌లో ప్రతి ఎంపీ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని, డీఎంకే, ఎన్‌సీపీతో చర్చలు కొనసాగించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. వామపక్ష పార్టీలతో కలిపి 11 పార్టీలు ఈ భేటీకి హాజరయ్యాయి. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేడీకి ఆహ్వానం పంపినప్పటికీ అవి పాల్గొనలేదు.**అధికార కేంద్రీకరణకు కుట్ర: ఖర్గే** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. లోక్‌సభ స్థానాలను 850కి పెంచడం ద్వారా అధికారాన్ని శాశ్వతంగా కేంద్రీకరించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన '400 పార్' నినాదాన్ని ప్రజలు తిరస్కరించారని, ఇప్పుడు 850 స్థానాల పెంపుతో మరో లక్ష్యంతో ముందుకు వస్తోందని విమర్శించారు. బిల్లు ఆమోదం పొందితే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 330 ప్రకారం లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా నిష్పత్తి మేరకు ప్రాతినిధ్యం కల్పించాలని ఖర్గే పేర్కొన్నారు. తాజా జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ వర్గాలకు మరిన్ని స్థానాలు దక్కే అవకాశం ఉన్నప్పటికీ, కేంద్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఓటర్ల జాబితాల నుంచి కోట్లాది మంది పేర్లు తొలగించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థకు డీలిమిటేషన్ బాధ్యతలు అప్పగించడం సరికాదన్నారు. అసోం, జమ్మూకాశ్మీర్‌లో గతంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో అధికార పార్టీకి అనుకూలంగా సీట్ల సరిహద్దులు, రిజర్వేషన్లు మార్చారని ఆరోపించారు.ఈ సమావేశంలో మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీఎంసీ నేతలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, ఆర్జేడీ నేతలు మనోజ్ ఝా, అభరు కుష్వాహా, సీపీఐ(ఎం) నేత ఎ.ఎ. రహీం, సీపీఐ నేత పి. సంతోష్ కుమార్, ఐయూఎంఎల్ నేత మహ్మద్ బషీర్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె. ప్రేమచంద్రన్, స్వతంత్ర ఎంపీ కపిల్ సిబల్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా ఖేలో ఇండియా క్రీడలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ప్రధాన కూడళ్లు, జనసమ్మర్ధ ప్రాంతాల్లో ఖేలో ఇండియా ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయాలని, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, సినిమా థియేటర్లు, డిజిటల్ తెరల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు.సినీ ప్రముఖులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, మాజీ క్రీడాకారులను ప్రచార కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిసెంబర్ 6 నుంచి 10 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతోపాటు 33 జిల్లాల్లో ఖేలో ఇండియా జ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఖేలో ఇండియా మస్కట్ 'పాలపిట్ట'తోపాటు 'నషా ముక్త్ తెలంగాణ' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర క్రీడారంగానికి రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల వరకు బడ్జెట్ కేటాయింపులు సాధించేందుకు ముఖ్యమంత్రిని కోరనున్నట్టు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలదేవి, నోడల్ అధికారులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు నాణ్యతా భరోసా

హైదరాబాద్, నవంబర్ 29(ప్రజావినికిడి):ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (రెరా)కు అప్పగించనున్నట్టు వెల్లడించారు. ప్రతి టవర్ వద్ద ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసి, లబ్ధిదారు లకు నిర్మాణ పనులను పరిశీలించే అవకాశం కల్పిస్తా మని చెప్పారు.మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గంలోని కౌకూర్‌లో శనివారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంత్రి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఆయన మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారుడు నెలకు ఒకసారి తమ ఫ్లాట్ నిర్మాణాన్ని పరిశీలించుకోవచ్చని, నాణ్యతలో లోపాలు కనిపిస్తే ఫిర్యాదుల పెట్టెలో తెలియజేయ వచ్చని సూచించారు. ఫిర్యాదులను పరిశీలించి అవసరమైతే సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నిర్మాణ నాణ్యత, నిర్దీష్ట గడువులో పనుల పూర్తిని నిర్ధారించే ందుకు రెరా పర్యవేక్షణ దోహదపడుతుందని తెలిపా రు. వచ్చే ఏడాది బోనాలు, దీపావళి నాటికి టవర్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఇప్పటికే 2,25,100 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు.రానున్న రోజుల్లో మరో మూడు, నాలుగు విడతల్లో ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఇళ్లు రాని పేదలు నిరుత్సాహ పడవద్దని భరోసా ఇచ్చారు. చివరి అర్హుడి వరకు ఇళ్ల కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేల సూచనల మేరకు రాజీవ్ స్వగృహ, వాంబే కాలనీల్లో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ స్వగృహ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం లబ్ధిదారులకు ఫ్లాట్ల కేటాయింపు కోసం లాటరీ నిర్వహించి, కేటాయింపు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఎండీ వీపీ గౌతమ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, జిల్లా హౌసింగ్ బోర్డు పీడీ సిద్ధార్థ్, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సాగుతోనే రైతుకు లాభాలు

ములుగు, నవంబర్ 29(ప్రజావినికిడి):మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. పంటల మార్పిడి, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. శనివారం ములుగు మండలం ఇంచెర్లలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళాకు మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలకు అనుగుణంగా ప్రతి జిల్లాలో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను గ్రామీణ ప్రాంత రైతులకు పరిచయం చేయడంతోపాటు పంటల మార్పిడి, వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.పొట్లాపూర్ వద్ద ఎత్తిపోతల పథకానికి రూ.145 కోట్ల నిధులు మంజూరు చేశామని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని వెల్లడించారు. భూములు కోల్పోయే రైతులతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. లక్నవరం సరస్సు పర్యాటక కేంద్రంగానే కాకుండా నాలుగైదు వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రధాన వనరుగా ఉందన్నారు. రామప్పలక్నవరం అనుసంధాన కాలువ నిర్మాణానికి సుమారు రూ.35 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా అవసరాలకు అనుగుణంగా కొత్త ఎత్తిపోతల పథకాలు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు అందకపోవడం వల్లే ములుగు జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయనే ప్రచారంలో వాస్తవం లేదని, గత పదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు సాగునీరు అందలేదని పేర్కొన్నారు.అనంతరం రామచంద్రపురం, లక్నవరం ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, ఆత్మ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ రఘు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

21 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక

సంగారెడ్డి,నవంబర్ 28: (ప్రజావినికిడి):
రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఇద్దరు నేతలు 21 ఏళ్ల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నివాసానికి వెళ్లారు. ఇటీవల వివాహం చేసుకున్న జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి, కోడలు పాలక్ పటేల్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.జగ్గారెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన హరీశ్‌రావు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.
ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 2004లో హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో ఆయన ఛాంబర్‌లో కలిసి భోజనం చేసేవారమని జగ్గారెడ్డి తెలిపారు. ఆ తర్వాత రాజకీయంగా వేర్వేరు పార్టీల్లోకి వెళ్లడంతో వ్యక్తిగతంగా కలుసుకోలేదన్నారు.దాదాపు 21 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నామని, ఈ భేటీలో ఎలాంటి రాజకీయ కోణం, మతలబు లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలు వేరని, వ్యక్తిగత సంబంధాలు వేరని పేర్కొన్నారు. హరీశ్‌రావు కూడా తాను ఎప్పుడూ జగ్గారెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమకుమార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభలో భారీగా పెరగనున్న ఎంపీ స్థానాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు 38కి చేరనున్నాయి. తమిళనాడులో 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి, కేరళలో 20 నుంచి 30కి పెరగనున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న 129 స్థానాలు 195కు చేరనున్నట్లు అంచనా.**ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 120 స్థానాలు** రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 80 స్థానాలు 120కి పెరగనున్నాయి. మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బీహార్‌లో 40 నుంచి 60కు, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 43కు, గుజరాత్‌లో 26 నుంచి 39కు పెరగనున్నాయి. రాజస్థాన్‌లో 25 నుంచి 38కు, ఒడిశాలో 21 నుంచి 31కు, పంజాబ్‌లో 13 నుంచి 20కు చేరనున్నాయి.కేంద్రపాలిత ప్రాంతాల్లోనూ స్థానాల పెంపు ప్రతిపాదించారు. ఢిల్లీలో ఏడు నుంచి 11కు, జమ్మూకాశ్మీర్‌లో ఐదు నుంచి ఏడుకు, చండీగఢ్, పుదుచ్చేరిల్లో ఒక్కో స్థానం నుంచి రెండుకు పెరగనున్నాయి. కొన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లో మాత్రం ప్రస్తుత స్థానాలే కొనసాగనున్నాయి. **మహిళా రిజర్వేషన్ల అమలుకు మార్గం** లోక్‌సభ స్థానాల పెంపుతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ ప్రతిపాదనలు మార్గం సుగమం చేయనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని, రాష్ట్రాల మధ్య ప్రస్తుత సీట్ల నిష్పత్తిని 2051 వరకు కొనసాగించాలని ప్రతిపాదించారు. అయితే ఈ మార్పులు అమల్లోకి రావాలంటే సంబంధిత బిల్లులకు పార్లమెంట్ ఆమోదం లభించాల్సి ఉంటుంది. ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వికసిత భారత్‌కు వర్సిటీలే పునాదులు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుని స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మహిళలకు విద్య, ఉద్యోగ, నాయకత్వ అవకాశాలను విస్తరించడంలో విశ్వవిద్యాలయం విశేష కృషి చేసిందని ప్రశంసించారు. పీహెచ్‌డీ పట్టాలు పొందిన పరిశోధకులు, బంగారు పతకాలు సాధించిన విద్యా ర్థులను అభినందించారు. 2023లో నాక్ నుంచి ఏ ప్లస్ గ్రేడ్ సాధించ డం విశ్వవిద్యాలయ సమష్టి కృషికి నిదర్శనమని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధస్సు, సమాచార శాస్త్రం, డిజిటల్ సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు శిక్షణ అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణానికి యువత సహకరించాలని పిలుపునిచ్చారు. 2029 నాటికి దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్య సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాన్ని అభినందించారు.తెలంగాణ ప్రభుత్వ రైజింగ్ తెలంగాణ దార్శనికత, కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్2047 లక్ష్యాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి దోహదపడాలని ఆకాంక్షించారు. పరిశోధకులు తమ పరిశోధనలను సమాజానికి ఉపయోగపడేలా కొనసాగించాలని సూచించారు. అనంతరం పట్టభద్రులకు డిగ్రీలను ప్రదానం చేశారు. **నేర్చుకోండి.. నిర్మించండి.. నాయకత్వం వహించండి** పట్టభద్రులు నేర్చుకోవడం, నిర్మిం చడం, నాయకత్వం వహించడం అనే మూడు నినాదాలతో జీవితంలో ముందుకు సాగాలని సైయెంట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, పద్మశ్రీ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి సూచించారు. అంతకు ముందు కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయం చేపట్టిన విద్యా కార్యక్ర మాలు, సాధించిన పురోగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, పోలీస్ కమిషనర్ శ్వేత, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, మాజీ ఉపకులపతులు సాయన్న, విద్యావతి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌కు బీఆర్ఎస్ పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణ భారతదేశ పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి కోత ఉండకూడదని, తెలంగాణకు అన్యాయం జరగకూడదని తాము నిరంతరం డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రతిపాదిత బిల్లులో అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచడంతోపాటు, 2051 వరకు రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిని మార్చకుండా రక్షణ కల్పించే అంశం ఉందన్నారు.ఈ ప్రతిపాదన అమలైతే తెలంగాణలో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుంచి 26కు పెరుగుతాయని కేటీఆర్ వెల్లడించారు. దీనివల్ల రాష్ట్రానికి పార్లమెంట్‌లో మరింత ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాలే ప్రధానంగా బీఆర్ఎస్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.మహిళా రిజర్వేషన్లకు తమ పార్టీ ఎప్పుడూ మద్దతుగా నిలిచిందని, వాటి అమలుకు కట్టుబడి ఉందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు.

అండాల అక్రమ దందాలో మరో ఇద్దరి అరెస్టు

●దేశవ్యాప్తంగా 43 కేంద్రాల్లో కార్యకలాపాలు.. నెలకు రూ.28 కోట్ల ఆదాయం.. కీలక వివరాలు వెల్లడించిన సీపీ బి.సుమతి



హైదరాబాద్, నవంబర్ 29(ప్రజావినికిడి)::మహిళల అండాల అక్రమ సేకరణ, విక్రయాల వ్యవహారంలో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాలను నిర్వహిస్తున్న సద్గురు హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రతీక్ అనిల్ గగ్లానీ, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజర్షి దేబ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.శనివారం ఎల్‌బీనగర్‌లోని సీపీ కార్యాలయంలో డీసీపీ అనురాధతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా తాజా అరెస్టులు చేసినట్లు చెప్పారు. ఏజెంట్ల ద్వారా వివిధ ప్రాంతాల మహిళలను సమీకరించి, అండాల సేకరణకు వినియోగించినట్లు విచారణలో గుర్తించామని తెలిపారు.హైదరాబాద్‌లో సద్గురు హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో పది ఓయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాలు పనిచేస్తున్నట్లు గుర్తించారు. మహిళలకు అండాల ఉత్పత్తిని ప్రేరేపించే ఇంజెక్షన్లు ఇచ్చి, అనంతరం అండాలను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. సంస్థ కార్యకలాపాల నిర్వహణలో ప్రతీక్ గగ్లానీ, వైద్యపరమైన వ్యవహారాల పర్యవేక్షణలో డాక్టర్ రాజర్షి దేబ్ కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయని సీపీ తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఆదివారం 29 నవంబర్ 2026

అక్రమ స్కూళ్లు.. విద్యార్థుల పాలిట శాపాలు..

అనుమతుల్లేకుండానే పాఠశాలల నిర్వహణ..

ఒక జిల్లా విద్యార్థులను మరో జిల్లాకు మార్చి పదో తరగతి పరీక్షలు..

స్కూల్ యాజమాన్యాల తప్పిదాలకు విద్యార్థుల బలి..

ఉద్యోగాలకు దూరమవుతున్న విద్యార్థులు.. లోకల్ హోదాకు గండి..

పదేండ్లుగా గుర్తింపు లేకుండానే జీనియస్ గ్రామర్ స్కూల్ రెండు బ్రాంచీలు..

ద్విసభ్య కమిటీ నివేదిక ఇచ్చినా చర్యలు శూన్యం..

హైదరాబాద్‌లోనూ గల్లీ గల్లీకో అక్రమ స్కూల్..

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు..







హైదరాబాద్,(ప్రజావినికిడి):

స్కూల్ యాజమాన్యాల అక్రమాలకు విద్యార్థులు బలవుతున్నారు. చదువులు చెప్పాల్సిన పాఠశాలలే వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయి. అనుమతులు లేకుండా పాఠశాలల నిర్వహణ.ఒక స్కూల్ విద్యార్థులను మరో స్కూల్ పేరిట పదో తరగతి పరీక్షలకు పంపడం. రికార్డుల్లో ఇష్టారాజ్యంగా మార్పులు చేయడం.వెరసి విద్యార్థుల లోకల్ హోదాకే ఎసరు పెడుతున్నాయి. యాజమాన్యాల తప్పిదాలతో స్థానికత కోల్పోయి ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడలేని దుస్థితి నెలకొంటున్నది. తీరా సర్టిఫికెట్ల కోసం వెళ్తే స్కూళ్లకు తాళాలు కనిపిస్తున్నాయి. రికార్డులు అడిగితే చేతులెత్తేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి అక్రమ దందా సాగిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ చోద్యం చూస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లోపం.. విద్యార్థుల పాలిట శాపం..

గ్రేటర్ హైదరాబాద్‌లో వెలుగుచూసిన ఓ ఉదంతం ప్రైవేట్ స్కూళ్ల అక్రమాల తీవ్రతకు అద్దం పడుతున్నది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాగోల్ బండ్లగూడలో జ్ఞానం మాడల్ స్కూల్‌ను అనుమతులు లేకుండానే నిర్వహించారు. బయట మాత్రం జీనియస్ స్కూల్ బోర్డు పెట్టారు. రికార్డులు మాత్రం జ్ఞానం మాడల్ స్కూల్ పేరిట కొనసాగించారు. ఇక్కడ చదివిన విద్యార్థులతో రంగారెడ్డి జిల్లా పరిధిలోని జీనియస్ స్కూల్ నుంచి పదో తరగతి పరీక్షలు రాయించారు.

ఈ వ్యవహారం విద్యార్థులకు తెలియకుండానే సాగింది.చివరకు సర్టిఫికెట్లు మాత్రం జీనియస్ స్కూల్ పేరిట జారీ అయ్యాయి. దీంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో చదివిన విద్యార్థులు రంగారెడ్డి జిల్లా విద్యార్థులుగా రికార్డుల్లో నమోదయ్యారు. ఫలితంగా స్థానికత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో నాన్‌లోకల్ సమస్య ఎదురవుతున్నది.స్కూల్ యాజమాన్యం చేసిన తప్పిదానికి విద్యార్థులు తమ భవిష్యత్తునే మూల్యంగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బడి మూత.. సర్టిఫికెట్లు గాయబ్

ఈ అక్రమ వ్యవహారంపై అప్పట్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీఈవోగా పనిచేసిన విజయకుమారికి ఫిర్యాదులు అందాయి.దీంతో ఆమె నాగోలు బండ్లగూడలోని జ్ఞానం మాడల్ స్కూల్‌పై చర్యలు తీసుకొని మూసివేశారు. కానీ అసలు సమస్య అప్పుడే మొదలైంది.టీసీ, బోనఫైడ్,స్టడీ సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు స్కూల్‌కు వెళ్తే తాళాలు దర్శనమిస్తున్నాయి.రంగారెడ్డి జిల్లాలోని జీనియస్ స్కూల్‌ను సంప్రదిస్తే రికార్డులు అందుబాటులో లేవని చెప్తున్న పరిస్థితి.అటు జ్ఞానం మాడల్ స్కూల్ లేదు.. ఇటు జీనియస్ స్కూల్‌లో రికార్డులు లేవు. దీంతో విద్యార్థులు ఎవరిని సంప్రదించాలో తెలియక సతమతమవుతున్నారు. చదువు పూర్తయినా అవసరమైన ధ్రువపత్రాలు చేతికి అందక ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పదేండ్లుగా పర్మిషన్ లేకుండానే..

రంగారెడ్డి జిల్లాలోని జీనియస్ గ్రామర్ స్కూల్ రెండు బ్రాంచీలను పదేండ్లుగా అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.ఈ రెండు స్కూళ్లలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నట్టు సమాచారం. చిన్నచిన్న పాఠశాలలపై నిబంధనల కొరడా ఝళిపించే అధికారులు.. ఇంతకాలం ఈ రెండు బ్రాంచీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పదేండ్లుగా గుర్తింపు లేకుండా పాఠశాలలు కొనసాగుతున్నా విద్యాశాఖకు కనిపించలేదా.? ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నా పట్టించుకోలేదా.? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా? యాజమాన్యాలకు ఉన్న పలుకుబడా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ద్విసభ్య కమిటీ తేల్చినా.. చర్యలేవీ.?


జీనియస్ గ్రామర్ స్కూల్ అక్రమాలపై ఓ వ్యక్తి 2026 మేలో విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపించారు. పాఠశాల నిర్వహణలో అనేక ఉల్లంఘనలు జరిగినట్టు కమిటీ గుర్తించింది. అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహించడం, రికార్డుల నిర్వహణలో అవకతవకలు, పెన్సిల్‌తో రాసి చెరిపివేసిన ఆనవాళ్లు, ఒక పాఠశాల విద్యార్థులను మరో పాఠశాల పేరిట పదో తరగతి పరీక్షలకు పంపడం వంటి తీవ్రమైన అక్రమాలను గుర్తించినట్టు తెలిసింది. చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించింది. అయినా మే నుంచి అక్టోబర్ వరకు కాలం గడుస్తున్నదే తప్ప చర్యలు మాత్రం ముందుకు సాగడం లేదు. ఫిర్యాదు.. విచారణ.. నివేదిక..

ఆ తర్వాత అంతా నిశ్శబ్దం అన్నట్టుగా వ్యవహారం మారింది.

మరోవైపు ఈ విద్యాసంవత్సరం జీనియస్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న 75 నుంచి 80 మంది విద్యార్థులను కూడా మరో స్కూల్ పేరిట పరీక్షలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి.గత పదేండ్లుగా ఇదే తరహా వ్యవహారం సాగుతున్నా అధికారులు అడ్డుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ద్విసభ్య కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలేంటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

పుట్టగొడుగుల్లా అక్రమ పాఠశాలలు..

హైదరాబాద్ జిల్లాలోనూ అనుమతులు లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గల్లీకో స్కూల్ అన్నట్టుగా కొత్త పాఠశాలలు పుట్టుకొస్తున్నా విద్యాశాఖ నిఘా కొరవడుతున్నది. ఈ ఏడాది జూన్‌లో సనత్‌నగర్‌లో దక్కన్ జెమ్స్ స్కూల్ అనుమతులు లేకుండానే ప్రారంభమైనట్టు ఆరోపణలు ఉన్నాయి.కనీస సదుపాయాలు లేని చిన్న ఇంటిలోనే పాఠశాలను నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఇటీవల బీకే గూడలో బిల్వ పేరుతో మరో పాఠశాల వెలిసింది.ఇదే ప్రాంతంలోని రేయిన్‌బో స్కూల్‌ను అనుమతులు లేకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మార్చినట్టు ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా



PROCEEDINGS OF THE REGIONAL JOINT DIRECTOR OF SCHOOL EDUCATION, HYDERABAD

Rc.No.A2/1411 /2026 Date: -05-2026

Sub: School Education – Hyderabad District – Unauthorized functioning of DECCAN GEMS SCHOOL at SRT-47, Sanathnagar, Ameerpet Mandal, Hyderabad – Complaint received – Inspection of school – Closure of unauthorized institution if found functioning without permission – Instructions issued – Reg.

Ref: Telephonic Complaint received from Sri Malleshaam.

Attention of the District Educational Officer, Hyderabad is invited to the reference cited, wherein a complaint has been received stating that DECCAN GEMS SCHOOL, situated at SRT-47, Sanathnagar, Ameerpet Mandal, Hyderabad District, is functioning without obtaining permission/recognition from the competent authority and admissions are being made illegally.

In this regard, the District Educational Officer, Hyderabad District is hereby instructed to conduct immediate inspection of the said institution and verify whether the management has obtained valid permission/recognition from the competent authority for running the school. If the institution is found functioning without valid permission/recognition, immediate necessary action shall be taken for closure of the institution as per rules in force.

Further, the students studying in the said institution shall be accommodated in nearby Government/Government Aided/recognized private schools without affecting their academic interests and a detailed factual report along with action taken report shall be submitted to this office immediately without fail.

Regional Joint Director of School Education, Hyderabad

To
The District Educational Officer, Hyderabad District.
Copy to: The Deputy Educational Officer, Ameerpet Mandal, Hyderabad District.
Spare.

పాఠశాలలను నిర్వహిస్తున్నా విద్యాశాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. కనీసం విచారణ కూడా చేపట్టలేదని వాపోతున్నారు. మరోవైపు కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులే పాఠశాలలను ప్రారంభిస్తుండటంతో తమకు పలుకుబడి ఉందని యాజమాన్యాలు ప్రచారం చేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పలుకుబడిని అడ్డుపెట్టుకొని నిబంధనలను బేఖాతరు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ఎల్బీనగర్,(ప్రజావినికిడి):

మహోన్నత సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతిని పురస్కరించుకుని ఎంఆర్‌పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద శనివారం ఎల్బీ నగర్‌లో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్‌పీఎస్ మాజీ రాష్ట్ర కళా మండలి అధ్యక్షులు మల్లెపాక అనిల్ మాదిగ, జ్యోతిరావు ఫూలే విగ్రహంనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, 1827లో మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిరావు ఫూలే,చిన్నతనం నుండే సమాజంలోని కుల, లింగ అసమానతలను చూసి చలించిపోయారని గుర్తు చేశారు. “విద్య లేకపోవడం వల్లే బుద్ధి నశించింది, బుద్ధి నశించడం వల్లే నీతి నశించింది, నీతి నశించడం వల్లే సంపద నశించింది“ అని ఫూలే బలంగా విశ్వసించారని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మహిళలు, అణగారిన వర్గాలు విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి:

ఆనాటి సామాజిక కట్టుబాట్లను, ఎన్నో అవమానాలను, కష్టాలను ఎదుర్కొంటూ 1848లో తన సతీమణి సావిత్రిబాయి ఫూలేతో కలిసి దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని కొనియాడారు. బహుజనులు, అణగారిన వర్గాల హక్కులు మరియు సామాజిక సమానత్వం కోసం 1873లో ‘సత్యశోధక్ సమాజ్’ను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేకాకుండా, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడంతో పాటు,అనాథ పిల్లల సంరక్షణ కోసం ఆశ్రమాలను కూడా నెలకొల్పిన మహనీయుడు ఫూలే అని ఆయన సేవలను స్మరించుకున్నారుకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:



ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎంఎస్‌పీ ఎల్బీ నగర్ నియోజకవర్గ కో-ఇంచార్జ్ మల్లెపోగు రాజు మాదిగ, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు అనంత సురేష్ మాదిగ,అనంత నరసింహ మాదిగ, ఎంఎస్‌పీ సరూర్‌నగర్ మండల అధ్యక్షులు గండికోట భీమరాజు మాదిగ, ఎంఆర్‌పీఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంద శేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ అధికార ప్రతినిధి దేరంగుల క్రాంతి కుమార్, ఎంఆర్‌పీఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు నల్ల కాశయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ టీడీపీ నేత సంధ్యపోగు రాజశేఖర్ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్,(ప్రజావినికిడి):



తెలంగాణ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఎన్టీఆర్ కళా పీఠం ఐదు రాష్ట్రాల కార్యదర్శి సంధ్యపోగు రాజశేఖర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు ఆకేపోగు నాగశాస్త్రి ఎల్బీ నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగశాస్త్రి మాట్లాడుతూ, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు రాజశేఖర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, అలాగే ఎన్టీఆర్ కళా పీఠం ద్వారా కళారంగానికి మరిన్ని విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో నాయకులు ఆదిరాజు, జల్లూరి వెంకట్ బాలు,సంకటి ప్రసాద్ తదితరులు పాల్గొని సంధ్యపోగు రాజశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

బాలాపూర్,(ప్రజావినికిడి):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం శనివారం చిగురింత పారిజాత నరసింహ రెడ్డి సూచన మేరకు జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్, 60వ డివిజన్ మీర్‌పేట్ పరిధిలో విజయవంతంగా జరిగింది. స్థానిక సాయినగర్, జిల్లెలగూడ ‘సి’ గ్రామ మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక శిబిరంలో 60 మంది లబ్ధిదారులు తమ పేర్లను నమోదు చేసుకుని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మాజీ కార్పొరేటర్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ గజ్జల రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొని లబ్ధిదారులకు పథకం వివరాలను అవగాహన కల్పించారు. అనుకోని ఆపద సమయంలో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ రూ.5 లక్షల జీవిత బీమా కొండంత అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బసిగూడెం బల్వంత్ రెడ్డి, ఇందిరమ్మ జీవిత బీమా అధికారులు లక్ష్మయ్య, ఆర్పీలు (ఆర్పీ) సుగుణ, భాగ్యలక్ష్మి,కవిత రెడ్డి, ఏనుగుల కవిత,కవిత తదితరులతో పాటు స్థానిక మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ వెనుక మహిళ మృతదేహం

ఘటన స్థలాన్ని పరిశీలించిన పట్టణ సిఐ సీతారాం

షాద్‌నగర్,(ప్రజావినికిడి):

పట్టణంలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ సమీపంలో ఉన్న గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది.ఫంక్షన్ హాల్‌లోని వంట గది వెనుకభాగంలో మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న పట్టణ సీఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వివరాలు,ఆమె ఏ ప్రాంతానికి చెందినవారనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మహిళ మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ చేపట్టేందుకు చర్యలు



తీసుకుంటున్నారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నారు.మహిళ మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



హైదరాబాద్,(ప్రజావినికిడి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఇటీవల కరీంనగర్‌లో "ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో నిర్వహించిన మహా పాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహా పాదయాత్రను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన మహా పాదయాత్ర విశేషాలు, ర్యాలీలో పాల్గొన్న ప్రజల స్పందన, కార్యక్రమానికి లభించిన ఆదరణ తదితర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది

శ్రీనివాసపురం కాలనీలో నూతన పార్కును ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ఎల్బీనగర్,(ప్రజావినికిడి):
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూసరి మధు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై నూతన పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,శ్రీనివాస్ రెడ్డి,కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణు,కోశాధికారి యాదగిరి, ఉపాధ్యక్షులు యాదయ్య, సుమన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, సాయికుమార్, కార్యవర్గ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఈసీ సభ్యులు బాల్ రెడ్డి,రతన్ రాజ్, ఆంజనేయులు, ఆతుల్ షిండే తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




ఎల్బీనగర్,(ప్రజావినికిడి): సామాజిక సంస్కర్త, విద్యావేత్త, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శనివారం రోజు ఉదయం 7 గంటలకు ఎల్బీనగర్ కూడలిలోని వారి విగ్రహానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త చాతిరి మధుసాగర్,లోహిత్ పాల్గొన్నారు.

నాగోల్ చెరువు సుందరీకరణ పనుల పరిశీలన సురేందర్ యాదవ్



నాగోల్,(ప్రజావినికిడి): శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ చెరువు సుందరీకరణ అదేవిదంగా అభివృద్ధి పనులను హైడ్రా సీఐ హనుమంతరావు హైడ్రా అధికారులతో కలిసి చింతల సురేందర్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చెరువు చుట్టూ ఉన్న కంచెను పునరుద్ధరించి పటిష్టంగా ఏర్పాటు చేయాలని, చెరువు పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి తొలగించాలని సూచించారు. అదేవిధంగా చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను పూర్తిస్థాయిలో తొలగించి చెరువును పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. నాగోల్ చెరువు పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరమైన వాతావరణంతో సుందరంగా అభివృద్ధి చేయడంతో పాటు, చెరువు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు నాగోల్ చెరువు అభివృద్ధి ఎంతో అవసరమని, ఈ పనులను త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, సంబంధిత అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు







శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన
పాల్గొన్న ఎమ్మెల్సీ కుంట నవీన్ రెడ్డి
ఆలయ ధర్మకర్త,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

షాద్ నగర్,(ప్రజావినికిడి): పట్టణంలోని జానంపేట శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోపవిత్రోత్సవాలు,అలాగే శివాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో దైవ భక్తి, ఆధ్యాత్మిక చింతన పెరగాలని ఆకాంక్షించారు.
దైవ భక్తి వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభించడంతో పాటు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ చింటూ ప్రతాప్ రెడ్డి,మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు రాజశేఖర్ రాజ్,చించోడ్ కంటెస్టెడ్ సర్పంచ్ బాల్‌రాజ్,ప్రముఖ పాత్రికేయులు మోహన్ రెడ్డి మరియు నాయకులు భూపాల్,ఏం సాని శ్రీనివాస్,దినేష్ సాగర్,శివ చారీ,హన్మారి రాజు,కాటా సుధీర్,మధు సుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

షాద్‌నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,(ప్రజావినికిడి):
సమాజంలో కుల,మత,ఆర్థిక అసమానతలు తొలగించి సమసమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ,జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, పూలే తన జీవితాన్ని పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని కొనియాడారు.
విద్య ద్వారానే జ్ఞానం,జ్ఞానం ద్వారానే నైపుణ్యం, నైపుణ్యం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు.
ముఖ్యంగా మహిళలకు విద్య అందాలని ఆనాడే గుర్తించి తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం పాఠశాలలను స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు.
కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,జేఏసీ చైర్మన్ జనార్దన్, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, తెలంగాణ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ విభాగం నియోజకవర్గ చైర్మన్ జాంగారి రవి,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం,దంగు శ్రీనివాస్ యాదవ్,వెలిజర్ల గ్రామ సర్పంచ్ బాబూ నాయక్, జేఏసీ నాయకులు కాశన్న, వెంకటయ్య, నర్సింలు,రమేష్, నర్సిములు,బి. కృష్ణయ్య,అర్జున్ కుమార్,అర్జున్, బీసీ శేఖర్,అప్ప నాయకులు రమేష్,శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పుష్పయాగ మహోత్సవం.

శివాలయంలో వేదమంత్రోచ్చారణల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఆలయ ధర్మకర్త,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..







షాద్‌నగర్,(ప్రజావినికిడి): పట్టణం లోని జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. స్వామివారి ఆలయంలో పుష్పయాగ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రెండు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో జానంపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించిన పుష్పయాగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ రకాల సుగంధభరితమైన పుష్పాలతో స్వామివారిని విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుష్పయాగం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆరాధనలు జరిపి స్వామివారికి పుష్పాలతో సేవలు సమర్పించారు. పుష్పాలంకరణతో ఆలయ పరిసరాలు మరింత శోభాయమానంగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారుఅదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ప్రతిష్ఠాపన కార్యక్రమం కొనసాగింది. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనతో శివాలయంలో మరో కీలకమైన ఆధ్యాత్మిక ఘట్టం ఆవిష్కృతమైందిఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారుఈ కార్యక్రమాలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఆలయ ధర్మకర్త,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,
భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

కూతుళ్లను కడతేర్చిన కన్నతల్లి

ముగ్గురు చిన్నారులను సంపులో పడేసి.. తానూ దూకిన తల్లి
ముగ్గురు ఆడపిల్లల మృతి.. ప్రాణాలతో బయటపడిన తల్లి





షాద్ నగర్,(ప్రజావినికిడి): మానవత్వాన్ని కలచివేసే హృదయవిదారక ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో చోటుచేసుకుంది. కన్నతల్లే తన ముగ్గురు చిన్నారుల పాలిట మృత్యువుగా మారిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

గ్రామస్తుల సమాచారం ప్రకారం.. గ్రామానికి చెందిన కే. చెన్నయ్య దంపతుల మధ్య కుటుంబ కలహాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన తల్లి తన ముగ్గురు ఆడపిల్లలను ఇంట్లోని నీటి సంపులో పడేసి,అనంతరం తానూ అందులో దూకినట్లు సమాచారం.ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు మృతిచెందగా,తల్లి ప్రాణాలతో బయటపడినట్లు ప్రాథమిక సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.కుటుంబ కలహాలే ఈ విషాదానికి కారణమా? మరేదైనా నేపథ్యం ఉందా? అనే కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

మానవత్వానికి మాయని మచ్చ..

కన్నతల్లి ఒడిలో సురక్షితంగా ఉండాల్సిన పసిపాపలు.. అదే తల్లి చేతిలో ప్రాణాలు కోల్పోయారన్న వార్త గ్రామాన్ని కన్నీటి సంద్రంలో ముంచింది. కుటుంబ సమస్యలు ఎన్ని ఉన్నా వాటి ప్రభావం అమాయక చిన్నారుల ప్రాణాలపై పడటం అత్యంత విషాదకరం. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు మూడు నిండు ప్రాణాలనుబలితీసుకున్నాయన్న ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతోంది.

పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం తెలియాల్సి ఉంది

ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఆదివాసులకే ఇవ్వాలి



వాజేడు,నవంబర్ 29, (ప్రజావినికిడి):
తెలంగాణలోని ఆదివాసీలకు ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి కేటాయించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ పేర్కొన్నారు.

భారత రాజ్యాంగం ఆదివాసీ గిరిజన సమాజానికి కల్పించిన హక్కులు, రక్షణలు,సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ఎస్టీ కమిషన్ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న భూమి సమస్యలు, విద్యా, ఉద్యోగ, వైద్య రంగాల్లో వెనుకబాటుతనం,అటవీ హక్కులు,పోడు భూముల సమస్యలు, రాజ్యాంగబద్ధమైన హక్కుల ఉల్లంఘన వంటి అంశాలపై కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఆదివాసీ తెగకు చెందిన వారికి అవకాశం కల్పించినట్లయితే ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాజ్యాంగపరమైన హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి మాత్రమే ఆ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరని అభిప్రాయపడ్డారు.కాబట్టి ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని ఆదివాసీ తెగలకు చెందిన అర్హత, సామర్థ్యం, సామాజిక నిబద్ధత కలిగిన వ్యక్తికే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల కోసం ఏర్పాటుచేసే కమిషన్‌లో ఆదివాసీలకే ప్రాతినిధ్యం, నాయకత్వ అవకాశం కల్పించడం ద్వారా మాత్రమే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. **కమిషన్‌కు ఉండాల్సిన ప్రధాన బాధ్యతలు**

ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగ నిబంధనలు, చట్టాల అమలును పర్యవేక్షించాలన్నారు.

పెసా చట్టం , 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు.

ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వానికి సూచనలు చేయాలని కోరారు.ఆదివాసీలపై జరుగుతున్న దాడులు,వివక్ష, దోపిడీ, అన్యాయాలపై విచారణ జరిపించాలనీ తెలిపారు.అటవీ హక్కుల చట్టం అమలు, ఆదివాసీ సంస్కృతి,భాష, సంప్రదాయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ శాఖల్లో ఆదివాసీలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయా లేదా పర్యవేక్షించాలని ఆదివాసుల ఆకాంక్షలకు అనుగుణంగా కమిషన్ పనిచేయాలి ఎస్టీ కమిషన్ కేవలం ఒక పరిపాలనా వ్యవస్థగా కాకుండా ఆదివాసీ ప్రజల గొంతుకగా,వారి హక్కులకు రక్షణ కవచంగా నిలవాలని డాక్టర్ పాపారావు ఆకాంక్షించారు. కమిషన్‌లో ఆదివాసీ మేధావులు, విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, సామాజిక ఉద్యమకారులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

ఆదివాసుల కోసం ఏర్పడే కమిషన్‌కు ఆదివాసీలే నాయకత్వం వహించాలి. ఆదివాసుల సమస్యలను అర్థం చేసుకునే వారికే బాధ్యతలు అప్పగించాలి. అప్పుడే ఎస్టీ కమిషన్ ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుంది.

ఎస్టీ కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని,అదే సమయంలో చైర్మన్ పదవిని ఆదివాసీ వ్యక్తికే కేటాయించి ఆదివాసీ సమాజానికి తగిన గౌరవం, ప్రాతినిధ్యం కల్పించాలని కమిషన్ ను కోరారు

ఆదివాసీ హక్కుల రక్షణ ప్రతీ ఆదివాసీ బిడ్డ బాధ్యత



వాజేడు,నవంబర్ 29,(ప్రజావినికిడి):
డిసెంబర్ 7,న వెంకటాపురం మండల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి
వెంకటాపురం మండల కేంద్రంలో (జెఎసి)తుడుం దెబ్బ,ఆదివాసి సంక్షేమ పరిషత్ , గోండ్వానా సంక్షేమ పరిషత్,ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆదివాసి సంఘ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు కల్పించిన ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రత్యేక రక్షణలు,భూమి హక్కులు, సంప్రదాయాలు స్వయం పరిపాలన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.1/70 చట్టం అనేది ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూముల పరిరక్షణకు కీలకమైన చట్టపరమైన రక్షణ.ఈ చట్టాన్ని బలహీనపరిచే లేదా రద్దు చేసే ప్రయత్నాలు గిరిజనేతరులు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల భూములు, హక్కులు, అస్తిత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఆదివాసీ గ్రామంలో చట్టాలపై అవగాహన కల్పించాలి. భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ రక్షణలను పరిరక్షించాలనీ మా డిమాండ్లు 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల రాజ్యాంగ రక్షణలను కాపాడాలి.1/70 చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సమర్థవంతంగా వాదనలు వినిపించాలి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూముల అక్రమ బదలాయింపులను అరికట్టాలి. ఆదివాసీల భూములకు సమగ్ర రీ-సర్వే నిర్వహించాలి పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.ఆదివాసీ గ్రామసభల అధికారాలను గౌరవించాలి ఆదివాసీ యువతీ యువకులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోవాలి ఆదివాసీ హక్కులు మా జన్మహక్కులఐదవ షెడ్యూల్ ఆదివాసీల రక్షణ కవచం 1/70 చట్టాన్ని రద్దు చేయాలనే ప్రయత్నాలను చట్టబద్ధంగా ఎదుర్కొందాం ఆదివాసీ భూములు ఆదివాసీలకే దక్కాలి ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగ చట్టాలు అమలు చేయాలి మేలుకో ఆదివాసీ నీ హక్కులను కాపాడుకో! ఐక్యంగా పోరాడుదాం ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుకుందాం, మా డిమాండ్స్ అమలయ్యే వరకు దశల వారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 7 డిసెంబర్ 2026న వెంకటాపురం మండల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.ఈ కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల నాయకులు, యువతీ యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రాజ్యాంగబద్ధమైన ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా తమ నిరసనను తెలియజేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో పర్షిక సతీష్, కుంజ మహేష్ ,కంతి విజయ్,తుర్స కృష్ణ బాబు,మొడెం నాగరాజు,కంతి వెంకటకృష్ణ, వాసం నారాయణ,పూనెం నితిన్,కంతి శంకర్,తుర్స శ్రీను,మొడెం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మన్ననూరుశ్రీశైలం రహదారి.. ప్రమాదాలకు నిలయం


దశాబ్దాల నాటి ఇరుకు రోడ్డుపై పెరిగిన వాహనాల రద్దీ

ఘాట్ రోడ్డులో మృత్యుపాశాలుగా మలుపులు..

ఎదురుగా వచ్చే వాహనాల లైట్లతో డ్రైవర్లకు అగోచర పరిస్థితి

అడవుల పేరుతో రోడ్డు విస్తరణకు అడ్డంకులా.? భక్తుల భద్రతపై పాలకులకు పట్టింపు లేదా.?

(శ్రీశైలం వెళ్లే రహదారిపై ప్రత్యేక కథనం)..





హైదరాబాద్,(ప్రజావినికిడి):
మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు సాగుతున్న ఘాట్ రహదారి ప్రయాణం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించాల్సింది పోయి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించే పరిస్థితిని కల్పిస్తోంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఇరుకైన రహదారిపై నేటి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. కాలానికి అనుగుణంగా రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం భక్తులకు ప్రజలకు శాపంగా మారింది.

ఇరుకు రోడ్డు.. పెరిగిన వాహనాల వేగం

మన్ననూరు నుంచి శ్రీశైలం వెళ్లే మార్గంలో అనేక ప్రాంతాల్లో అదేవిధంగా సుండిపెంట శ్రీశైల ఆలయం వరకు రహదారి చాలా ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చినప్పుడు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఘాట్ రోడ్డులోని ప్రమాదకర మలుపులు, ఎత్తుకు మించిన స్పీడ్ బ్రేకర్లు, ఎత్తుపల్లాలు, పరిమిత రహదారి వెడల్పు ప్రయాణాన్ని రాత్రి సమయాలలో మరింత కష్టతరం చేస్తున్నాయి. వాహనాల సంఖ్య పెరుగుతున్నా, రహదారి విస్తరణ మాత్రం దశాబ్దాల నాటి స్థాయిలోనే ఉండటం దురదృష్టకరం. అభివృద్ధి అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే పాలకులు శ్రీశైలం కు వెళ్లే దారులు పట్టించుకోకపోవడం ప్రజల దౌర్భాగ్యంగా మారింది.

ఎల్ఈడీ లైట్లతో ఎదురుగా వచ్చే వాహనం కనిపించని పరిస్థితి

రాత్రి వేళల్లో కొందరు వాహనదారులు హైబీమ్ లైట్లు, అధిక కాంతి కలిగిన ఎల్ఈడీ ఫ్లోరోసెంట్ లైట్లను వినియోగిస్తూ ఓవర్ స్పీడ్ తో ప్రయాణిస్తున్నారు.ఎదురుగా వచ్చే వాహన డ్రైవర్ల కళ్లపై కాంతి నేరుగా పడటంతో రహదారి కనిపించక గందరగోళానికి గురవుతున్నారు. ఘాట్ రోడ్డులో మలుపుల వద్ద ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. లైట్లను అవసరానికి అనుగుణంగా డిమ్ చేయకపోవడం, వేగ నియంత్రణ పాటించకపోవడం,స్పీడ్ బ్రేకులు చాలా ఎత్తుగా ఏర్పాటు చేయడం ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అడవుల పేరుతో విస్తరణకు అడ్డంకులా.?

అటవీ ప్రాంతం కావడంతో రహదారి విస్తరణకు అనుమతులు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు అడ్డంకిగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అటవీ సంపదను కాపాడుతూనే, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేలా శాస్త్రీయ ప్రణాళికతో రహదారి అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత కాదా.? ప్రమాదకర మలుపులను తగ్గించి, అవసరమైన చోట రహదారిని వెడల్పు చేస్తే శ్రీశైలం ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా మారదా.? ఈ ఆలోచన పాలకులకు రాకపోవడం ప్రజల దురదృష్టమే కదా.

డ్రైవింగ్ అవగాహన ఎక్కడ.?

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, రవాణా శాఖలు వాహనదారులకు ఘాట్ రోడ్లపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలి.వేగ నియంత్రణ, హైబీమ్-లోబీమ్ వినియోగం, మలుపుల వద్ద అప్రమత్తత, ఓవర్‌టేకింగ్ నిబంధనలపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఘాట్‌రోడ్ లో అడవి శాఖ అధికారులు ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లు అత్యంత ప్రమాదకరంగా ఎత్తుగా ఉన్నాయని వాటి పై కార్లు వెళ్లడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలకు ఒళ్ళు నొప్పులు, వెన్నుపూస సమస్యలు రావడంతో పాటు భయాందోళనకు గురవుతున్నారని, కార్లు రిపేర్లకు కారణం అవుతున్నాయని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి హైదరాబాదు నుండి నిత్యం వేలాది మంది భక్తులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు. వారి భద్రతను దృష్టిలో పెట్టుకుని మన్ననూరుశ్రీశైలం రహదారి విస్తరణకు ప్రభుత్వాలు తక్షణ కార్యాచరణ చేపట్టాలి. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భక్తుల ప్రాణాలే ప్రభుత్వాలకు ప్రాధాన్యమా.? లేక నిర్లక్ష్యమే పాలనగా మారిందా.? అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ప్రపంచ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు!

● షెన్‌జెన్ వేదికగా అమెరికా, రష్యా, చైనా అధినేతల భేటీ.. ఆధిపత్య పోరుకు అడ్డుకట్ట పడేనా? అణు ముప్పు, ఇంధన భద్రత, అంతర్జాతీయ శాంతిపై కీలక చర్చలు.. అగ్రరాజ్యాల నిర్ణయాలపై ప్రపంచ దేశాల చూపు



నవంబర్ 28:(ప్రజావినికిడి):ప్రపంచ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అంతర్జాతీయంగా అత్యంత శక్తిమంతమైన మూడు దేశాలైన అమెరికా, రష్యా, చైనా అధినేతలు ఒకే వేదికపై సమావేశం కావడం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చైనాలోని షెన్‌జెన్ నగరంలో భేటీ కావడం అంతర్జాతీయ దౌత్యరంగంలో చారిత్రాత్మక పరిణామంగా నిలిచింది. మూడు అణ్వాయుధ శక్తుల అధినేతలు ఒకేసారి సమావేశమై ప్రపంచ శాంతి, భద్రత, అంతర్జాతీయ సంబంధాలపై చర్చించడం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సమావేశం ద్వారా ప్రపంచ రాజకీయాల్లో నిజంగా కొత్త మార్పులు వస్తాయా? లేక అగ్రరాజ్యాలు తమ ప్రయోజనాల కోసం సాగిస్తున్న వ్యూహాత్మక కసరత్తులో భాగంగానే ఇది మిగిలిపోతుందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ఒకవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండగా, మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతర్జాతీయ పరిస్థితులను ప్రభావితం చేస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య, సాంకేతిక పోటీ కొనసాగుతోంది. రష్యాపై పాశ్చాత్య దేశాల ఆంక్షలు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో ఒడిదుడుకులు, అణ్వాయుధాల విస్తరణ వంటి అంశాలు ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో మూడు దేశాల అధినేతలు ముఖాముఖి చర్చలకు రావడం దౌత్యపరంగా ప్రాధాన్యం కలిగిన అంశం. పరస్పర విభేదాలు ఉన్నప్పటికీ చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆలోచనకు ఈ సమావేశం అవకాశం కల్పించింది. **అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్య పోరు**రెండో ప్రపంచ యుద్ధం అనంతరం అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా కీలక శక్తిగా ఎదిగింది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత కొంతకాలం ప్రపంచ వ్యవహారాల్లో అమెరికా ఆధిపత్యం కొనసాగింది. అయితే గత రెండు దశాబ్దాలుగా చైనా ఆర్థిక, సైనిక, సాంకేతిక రంగాల్లో వేగంగా ఎదుగుతూ అమెరికాకు ప్రధాన పోటీదారుగా మారింది. మరోవైపు రష్యా తన సైనిక శక్తి, ఇంధన వనరులు, అంతర్జాతీయ రాజకీయ ప్రభావంతో ప్రపంచ వ్యవహారాల్లో తన ప్రాధాన్యతను నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది.ఈ మూడు దేశాల మధ్య సంబంధాలు ఒకే విధంగా లేవు. అమెరికాకు చైనాతో వాణిజ్య, సాంకేతిక పోటీ ఉండగా, రష్యాతో భద్రతాపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. చైనా, రష్యా మధ్య వ్యూహాత్మక సహకారం పెరుగుతున్నప్పటికీ వాటి ప్రయోజనాలు అన్ని అంశాల్లో ఒకేలా ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో ముగ్గురు నేతలు ఒకే వేదికపైకి రావడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.షెన్‌జెన్ సమావేశాన్ని 1945లో జరిగిన యాల్టా సదస్సుతో పోల్చడం కూడా కనిపించింది. రెండో ప్రపంచ యుద్ధం ముగింపు దశలో అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్ నేతలు సమావేశమై యుద్ధానంతర ప్రపంచ వ్యవస్థపై చర్చించారు. అయితే ప్రస్తుత పరిస్థితులు అప్పటికి భిన్నమైనవి. నేటి ప్రపంచం బహుళ ధ్రువ శక్తుల సమాహారంగా మారింది. అమెరికా, చైనా, రష్యా మాత్రమే కాకుండా భారత్, యూరోపియన్ దేశాలు, ఇతర ప్రాంతీయ శక్తులు కూడా అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. కాబట్టి ముగ్గురు నేతలు సమావేశమయ్యారనే కారణంతో ప్రపంచ వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకోగలరని భావించడం సరికాదు.**అణ్వాయుధాల ముప్పుపై చర్చలు అవసరం**ప్రపంచ శాంతికి అణ్వాయుధాలు అతిపెద్ద ముప్పుగా పరిణమిస్తున్నాయి. అమెరికా, రష్యా వద్ద అత్యధిక అణ్వాయుధ నిల్వలు ఉండగా, చైనా కూడా తన అణు సామర్థ్యాన్ని విస్తరిస్తోంది. ఈ మూడు దేశాల మధ్య అణ్వాయుధ పోటీ మరింత తీవ్రమైతే ప్రపంచ భద్రతకు ప్రమాదం తప్పదు.

మహిళా రిజర్వేషన్లకు డీలిమిటేషన్ ముడి!

మహిళలకు రాజకీయ అధికారం కల్పించడంలో జాప్యం తగదు.. నియోజకవర్గాల పునర్విభజనతో రాష్ట్రాల ప్రాతినిధ్యానికి నష్టం జరగకూడదు.. సమాఖ్య స్ఫూర్తిని కాపాడుతూ ఏకాభిప్రాయంతో ముందడుగు వేయాలి



నవంబర్ 28(ప్రజావినికిడి):దేశ రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు మరోసారి చర్చకు తెరలేపాయి. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ దశాబ్దాలుగా వినిపిస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం ఆశించిన స్థాయిలో ముందడుగు పడటం లేదు. మహిళా సాధికారత గురించి రాజకీయ పార్టీలు గొప్పగా మాట్లాడుతున్నాయి. ఎన్నికల సమయంలో మహిళల ఓట్ల కోసం అనేక హామీలు గుప్పిస్తున్నాయి. కానీ చట్టసభల్లో వారికి నిర్ణయాత్మక పాత్ర కల్పించే విషయంలో మాత్రం అనేక రాజకీయ, రాజ్యాంగపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. తాజాగా మహిళా రిజర్వేషన్ బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం మరోసారి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు కారణమైంది.మహిళలకు పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో 2023లో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది భారత ప్రజాస్వామ్యంలో ఒక కీలకమైన ముందడుగుగా భావించాలి. అయితే ఈ చట్టం అమలును తదుపరి జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో అనుసంధానం చేయడం వల్ల మహిళలకు దక్కాల్సిన ప్రాతినిధ్యం వెంటనే అందుబాటులోకి రాని పరిస్థితి ఏర్పడింది. చట్టం ఆమోదం పొందినప్పటికీ, దాని ప్రయోజనాలు మహిళలకు ఎప్పుడు అందుతాయన్న ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టత అవసరమవుతోంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే అమలులో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించేందుకు రాజకీయ పార్టీలు నిజాయితీగా ప్రయత్నించాలి.**డీలిమిటేషన్‌తో కొత్త చిక్కులు**నియోజకవర్గాల పునర్విభజన అనేది దేశ జనాభా ప్రాతిపదికన పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల సరిహద్దులు, స్థానాల సంఖ్యను పునఃపరిశీలించే ప్రక్రియ. జనాభాలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రజాప్రాతినిధ్యం ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపడతారు. అయితే భారతదేశం వంటి విభిన్న రాష్ట్రాలు, భిన్న జనాభా పరిస్థితులు కలిగిన దేశంలో డీలిమిటేషన్ అత్యంత సున్నితమైన అంశం. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలు, అధిక జనాభా కలిగిన రాష్ట్రాల మధ్య రాజకీయ ప్రాతినిధ్య సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే ఈ ప్రక్రియను కేవలం జనాభా లెక్కల ఆధారంగా మాత్రమే నిర్ణయించడం సమంజసం కాదు.దక్షిణాది రాష్ట్రాలు గత కొన్ని దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణ, విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించాయి. జనాభా పెరుగుదలను నియంత్రించడంలో కూడా మంచి ఫలితాలు సాధించాయి. ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల్లో పెరిగిన అవగాహన, విద్యావకాశాల విస్తరణ ఇందుకు దోహదపడ్డాయి. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో జనాభా ఆధారంగా మాత్రమే లోక్‌సభ స్థానాలను పునర్విభజిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య నిష్పత్తి తగ్గే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం కలిగే పరిస్థితి ఏర్పడితే అది సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధం. ఒకవైపు జనాభా నియంత్రణ పాటించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచిస్తూ, మరోవైపు అదే కారణంతో పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గే పరిస్థితులు కల్పిస్తే రాష్ట్రాల్లో అసంతృప్తి పెరుగుతుంది. అభివృద్ధి సాధించినందుకు శిక్ష పడినట్లుగా భావించే పరిస్థితి రాకూడదు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియలో జనాభాతోపాటు రాష్ట్రాల అభివృద్ధి, సమాఖ్య సమతుల్యత, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.**దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పట్టించుకోవాలి**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు తమ ప్రాతినిధ్యంపై ఆందోళన వ్యక్తం చేయడం సహజమే. దేశ ఆర్థికాభివృద్ధికి దక్షిణాది రాష్ట్రాలు అందిస్తున్న వాటా, పారిశ్రామిక ప్రగతి, విద్య, వైద్య రంగాల్లో సాధిస్తున్న విజయాలు విస్మరించలేనివి. కేంద్రానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చడంలోనూ ఈ రాష్ట్రాల పాత్ర కీలకం. ఇలాంటి పరిస్థితుల్లో జనాభా ప్రాతిపదికన మాత్రమే పార్లమెంట్ స్థానాలను పెంచడం లేదా పునర్విభజించడం వల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యత మారిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.లోక్‌సభలో రాష్ట్రాల ప్రాతినిధ్యం అనేది కేవలం స్థానాల సంఖ్యకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఆయా రాష్ట్రాల ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలు, ప్రాంతీయ ఆకాంక్షలకు సంబంధించినది. పార్లమెంట్‌లో తమ గొంతుక బలంగా వినిపించేందుకు రాష్ట్రాలకు తగిన ప్రాతినిధ్యం అవసరం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండాలి. అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగపరమైన భరోసా కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.**మహిళా సాధికారత రాజకీయ నినాదంగా మిగలకూడదు**మహిళా రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం ప్రజాస్వామ్యంలోని ఒక లోపంగా చెప్పవచ్చు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాత అనేక మంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా నాయకత్వం బలపడింది. స్థానిక సమస్యల పరిష్కారంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇదే తరహాలో పార్లమెంట్, శాసనసభల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పిస్తే పాలనలో మరింత సమతుల్యత ఏర్పడుతుంది.అయితే మహిళలకు సీట్లు కేటాయించడం మాత్రమే సాధికారత కాదు. రాజకీయ నిర్ణయాల్లో స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం, విధానాల రూపకల్పనలో భాగస్వామ్యం, ప్రజా సమస్యలపై తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే వాతావరణం కల్పించాలి. కుటుంబ రాజకీయ నేపథ్యం ఉన్న మహిళలకే కాకుండా సాధారణ కుటుంబాల నుంచి వచ్చే మహిళలకు కూడా అవకాశాలు అందాలి. గ్రామీణ ప్రాంతాలు, వెనుకబడిన వర్గాలు, పేద కుటుంబాలకు చెందిన మహిళలు రాజకీయాల్లో ఎదిగేందుకు పార్టీలు ప్రోత్సహించాలి. అలాగే మహిళా రిజర్వేషన్లలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలతోపాటు వెనుకబడిన తరగతుల మహిళలకు కూడా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశంపై విస్తృత చర్చ జరగాలి. మహిళలందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడే రిజర్వేషన్ల అసలు లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే రాజకీయంగా బలమైన కుటుంబాలు, వర్గాలకే ఈ అవకాశాలు పరిమితమయ్యే ప్రమాదం ఉంది. **రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి అవసరం**మహిళా రిజర్వేషన్ల అంశం రాజకీయ పార్టీల మధ్య పరస్పర విమర్శలకు వేదిక కాకూడదు. అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా మాట్లాడటం వల్ల సమస్య పరిష్కారం కాదు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంపై అన్ని పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నప్పుడు అమలుకు సంబంధించిన అంశాలపై కూడా ఏకాభిప్రాయం సాధించాలి. రాజ్యాంగ సవరణలకు అవసరమైన మెజారిటీ సాధించేందుకు పరస్పర సహకారం అవసరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో విస్తృతంగా చర్చించాలి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదనే భరోసా ఇవ్వాలి. లోక్‌సభ స్థానాల పెంపు ప్రతిపాదనలు వచ్చినప్పుడు వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభావాలను పారదర్శకంగా ప్రజలకు వివరించాలి. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలి. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలను కారణంగా చూపుతూ మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని నిరవధికంగా వాయిదా వేయడం తగదు. **సమాఖ్య వ్యవస్థకు భంగం కలగకూడదు** భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ భాషలు, సంస్కృతులు, ప్రాంతీయ పరిస్థితులు కలిగిన రాష్ట్రాలు సమాఖ్య వ్యవస్థలో భాగంగా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. కేంద్రం, రాష్ట్రాల మధ్య సమతుల్యత కొనసాగినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రాల మధ్య అనుమానాలు, అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయాలను పక్కనపెట్టి ముందుకు సాగడం దేశ సమైక్యతకు మంచిది కాదు.ప్రజాస్వామ్యంలో సంఖ్యాబలం ముఖ్యమే అయినప్పటికీ, రాష్ట్రాల హక్కులు, ప్రాంతీయ ప్రయోజనాలు, రాజ్యాంగ విలువలు అంతకంటే ముఖ్యమైనవి. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించాలనే వాదనకు ఎంత ప్రాధాన్యం ఉందో, జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాలనే వాదనకూ అంతే ప్రాధాన్యం ఇవ్వాలి.

మద్దతిస్తే ప్రజలకు తీరని ద్రోహమే..

డీలిమిటేషన్ బిల్లుపై కాక్రోచ్ జనతా పార్టీ

నవంబర్ 28: (ప్రజావినికిడి):



కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు మద్దతు ఇవ్వడం అంటే ప్రజా తీర్పును ఘోరంగా వంచించడమేనని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అభిప్రాయపడింది. నవంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్ష పార్టీలన్నీ ఐక్యంగా వ్యతిరేకించాలని కోరింది. పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాలను దేశ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని పేర్కొందది. అధికార పక్ష కుతంత్రాలకు కొమ్ముకాసే నేతలను, పార్టీలను చరిత్ర ఎప్పటికీ క్షమించదని స్పష్టం చేసింది.

అభిజీత్ దిప్కే నేతృత్వంలోని ఈ యువజన ఉద్యమ వేదిక.. డీలిమిటేషన్ వెనుక దాగి ఉన్న అసలైన ప్రమాదం 'గెర్రీమాండరింగ్' (అధికార పార్టీకి అనుకూలంగా నియోజకవర్గాల సరిహద్దులను అక్రమంగా మార్చడం) అని ఆరోపించింది. పోలింగ్ బూత్ స్థాయి గణాంకాలు, ఓటరు జాబితాలు, పాత ఓటింగ్ సరళిని ఉపయోగించుకుని బీజేపీకి శాశ్వత రాజకీయ ప్రయోజనం చేకూరేలా సరిహద్దులను విభజించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. తగిన స్వతంత్ర పర్యవేక్షణ, రక్షణలు లేకుండా సరిహద్దులను తిరిగి గీస్తే, భవిష్యత్ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం మారినా సభలో అది ప్రతిబింబించకుండా పోతుందని పేర్కొంది.

డీఎంకే, ఎన్‌సీపీ (శరద్ పవార్ వర్గం) వంటి పార్టీలు తమ వైఖరిని మార్చుకుని బిల్లుకు అనుకూలంగా సంకేతాలు ఇవ్వడంపై సీజేపీ కో-కన్వీనర్లు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సీట్లు 50 శాతం పెరుగుతున్నాయనే నెపంతో ఈ పార్టీలు మద్దతిస్తున్నాయని, అయితే అసోంలో జరిగిన సరిహద్దుల మార్పులను ఒకసారి పరిశీలిస్తే ఎలాంటి 'గెర్రీమాండరింగ్' ప్రమాదంలో పడుతున్నారో అర్థమవుతుందని హెచ్చరించారు. స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగ విలువలపై రాజీపడితే వచ్చే తరాలు, దేశ యువత తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా రిజర్వేషన్ల ముసుగులో కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల సరిహద్దుల తారుమారుకు ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపించింది. మహిళా కోటా చట్టం ఇప్పటికే ఆమోదం పొంది అమలుకు నోచుకోలేదని, దానిని సాకుగా చూపి ఎన్నికల మ్యాప్‌ను మార్చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రజల విశ్వసనీయతను కోల్పోయిందని ఆరోపిస్తూ, అలాంటి వ్యవస్థ చేతుల్లో సరిహద్దుల పునర్విభజన పెడితే ప్రజాస్వామ్యానికే పెను ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

సమాజ మార్పుకు స్ఫూర్తి జ్యోతిరావు ఫూలే

కవి, రచయిత, వక్తగా విశిష్ట గుర్తింపు.. మహిళా విద్య, సామాజిక సమానత్వానికి విశేష కృషి



నవంబర్ 28:(ప్రజావినికిడి): భారతదేశ సామాజిక చరిత్రలో మహాత్మా జ్యోతిరావు ఫూలేకు ప్రత్యేక స్థానం ఉంది. కులవివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం. గొప్ప కవి, రచయిత, వక్తగా తన ప్రతిభను చాటుకుంటూనే సామాజిక సంస్కరణలకు జీవితాన్ని అంకితం చేశారు. అణగారిన వర్గాలకు విద్య అందించడమే సమాజ అభివృద్ధికి మార్గమని విశ్వసించారు.ఫూలే తన రచనల ద్వారా సామాజిక అసమానతలను ప్రశ్నించారు. 'గులాంగిరి', 'షేత్కార్యాచా ఆసూడ్' వంటి రచనల్లో కులదోపిడి, రైతుల సమస్యలను ప్రస్తావించారు. ప్రసంగాల ద్వారా ప్రజల్లో ఆత్మగౌరవం, సమానత్వ భావనను పెంపొందించారు. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి కులవివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించారు. మహిళా విద్యకు ఫూలే దంపతులు చేసిన సేవలు మరువలేనివి. భార్య సావిత్రిబాయి ఫూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది, 1848లో పూణేలో బాలికల పాఠశాలను ప్రారంభించారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా మహిళలకు విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగారు.నేటికీ సమాజంలో కులవివక్ష, అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఫూలే ఆశయాలు ఎంతో ప్రాసంగికం. ప్రతి ఒక్కరికీ విద్య, సమాన హక్కులు, గౌరవం కల్పించినప్పుడే ఆయన కలలుగన్న సమాజం సాధ్యమవుతుంది. ఆయన జీవితం, పోరాటం భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

కేకేఆర్ పగ్గాలు రింకూ సింగ్‌కేనా?

కోల్‌కతా కెప్టెన్సీపై ఇర్ఫాన్ పఠాన్ ఆసక్తికర వ్యాఖ్యలు.. నాయకత్వ బాధ్యతలకు రింకూ సరైనోడంటూ అంచనా



ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) జట్టు తదుపరి కెప్టెన్ ఎవరనే అంశంపై ఆసక్తికర చర్చ మొదలైంది. భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఈ బాధ్యతలను స్టార్ బ్యాటర్ రింకూ సింగ్‌కు అప్పగించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. జట్టులో రింకూకు మంచి అనుభవం ఉండటంతో పాటు, ఒత్తిడిలోనూ సమర్థంగా ఆడగల సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. గతంలో ఉపకెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం కూడా ఆయనకు కలిసొస్తుందని విశ్లేషించారు.కేకేఆర్ జట్టులో రింకూ సింగ్ కీలక ఆటగాడిగా కొనసాగుతున్నారు. ముఖ్యంగా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు సాధించడంలో తనదైన ముద్ర వేశారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఆడుతూ జట్టుకు విజయాలు అందించిన సందర్భాలు ఉన్నాయి. ఈ లక్షణాలు నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఉపయోగపడతాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు అజింక్య రహానే తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే విషయంలో కేకేఆర్ యాజమాన్యం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వేలంలో కొత్త ఆటగాడిని తీసుకొని అతనికి నాయకత్వ బాధ్యతలు అప్పగించే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చు. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ ఆటగాడు షాయ్ హోప్ పేరును కూడా ఇర్ఫాన్ పఠాన్ ప్రత్యామ్నాయంగా ప్రస్తావించారు.మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కూడా రింకూ సింగ్ నాయకత్వానికి మద్దతు పలికారు. సునీల్ నరైన్ మరో ప్రత్యామ్నాయంగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే కెప్టెన్సీ ఎంపికలో ఆటగాడి అనుభవం, జట్టుతో అనుబంధం, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం కీలకంగా మారనున్నాయి.కేకేఆర్ యాజమాన్యం తీసుకునే నిర్ణయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. రింకూ సింగ్‌కు కెప్టెన్సీ దక్కితే ఆయన కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలవనుంది. ఐపీఎల్ తదుపరి సీజన్‌లో కోల్‌కతా జట్టు కొత్త నాయకత్వంలో ఎలా రాణిస్తుందో చూడాలి.

ఫీల్డింగ్ తీరుపై గవాస్కర్ ఆగ్రహం

కేఎల్ రాహుల్ చేతికి చిక్కని క్యాచ్.. స్లిప్ ఫీల్డర్ల స్థానాలపై భారత మాజీ కెప్టెన్ అసహనం



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు ఫీల్డింగ్ వైఫల్యంపై మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వరుసగా క్యాచ్‌లు చేజార్చుకోవడంపై ఆయన వ్యాఖ్యానిస్తూ.. స్లిప్‌లో ఫీల్డర్లు సరైన స్థానాల్లో ఉండటం లేదని సూచించారు. ముఖ్యంగా కేఎల్ రాహుల్ వద్దకు వచ్చిన క్యాచ్ నేలపాలు కావడంతో గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.క్రైస్ట్‌చర్చ్‌లో జరుగుతున్న రెండో టెస్టులో ఆకాష్ దీప్ బౌలింగ్‌లో న్యూజిలాండ్ ఆటగాడు నాథన్ స్మిత్ ఇచ్చిన ఎడ్జ్ రెండో స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ ముందుకు వెళ్లింది. అయితే బంతి రాహుల్ చేతికి అందకుండా కొద్దిదూరంలోనే పడిపోయింది. దీంతో కామెంటరీ బాక్స్‌లో ఉన్న గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఫీల్డర్లు బ్యాటర్‌కు మరికొన్ని అడుగులు దగ్గరగా నిలబడితే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకునే వీలుంటుందని ఆయన ముందునుంచీ చెబుతున్నారు.క్యాచ్‌లు జారవిడవడం క్రికెట్‌లో సహజమేనని, ఎంతటి నైపుణ్యం ఉన్న ఆటగాళ్లయినా తప్పులు చేస్తారని గవాస్కర్ పేర్కొన్నారు. అయితే ఫీల్డింగ్ స్థానాలను సరిగ్గా ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. చిన్న చిన్న విషయాల్లో తీసుకునే జాగ్రత్తలే మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడ్డారు.భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 356 పరుగులు చేసింది. ఆకాష్ దీప్ ఐదు వికెట్లతో రాణించినప్పటికీ, భారత ఫీల్డర్లు అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 116 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో న్యూజిలాండ్ ఆధిక్యం 240 పరుగులకు చేరింది. భారత ఫీల్డింగ్ లోపాలు జట్టు ప్రదర్శనపై చర్చకు దారితీశాయి.

డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ బ్రాన్సన్ రీడ్ కన్నుమూత

- 38 ఏళ్ల వయసులో మృతి.. వైద్యపరమైన సమస్యలతో

తుదిశ్వాస.. అభిమానుల్లో విషాదం



ప్రముఖ రెజ్లింగ్ సంస్థ డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ బ్రాన్సన్ రీడ్ (38) కన్నుమూశారు. ఆయన అసలు పేరు జెర్మైన్ హేలీ. వైద్యపరమైన సమస్యల కారణంగా నవంబర్ 27న మరణించినట్లు డబ్ల్యూడబ్ల్యూఈ అధికారికంగా ప్రకటించింది. ఈ వార్తతో రెజ్లింగ్ అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆస్ట్రేలియాకు చెందిన బ్రాన్సన్ రీడ్ తన అద్భుతమైన ఆటతీరుతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. 2019లో డబ్ల్యూడబ్ల్యూఈలో అడుగుపెట్టిన ఆయన, కొంతకాలం తర్వాత సంస్థ నుంచి బయటకు వెళ్లి తిరిగి 2022లో చేరారు. తన శక్తివంతమైన 'సునామీ' ఫినిషింగ్ మూవ్‌తో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2024లో ఆండ్రీ ది జెయింట్ మెమోరియల్ బ్యాటిల్ రాయల్ విజేతగా నిలిచారు. ఎన్ఎక్స్‌టీ నార్త్ అమెరికన్ ఛాంపియన్‌గానూ టైటిల్ సాధించారు.ఈ నెల 7న సౌదీ అరేబియాలో జరిగిన క్రౌన్ జ్యువెల్ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో ఆయన గాయపడినట్లు వార్తలు వచ్చాయి. అనంతరం వైద్య చికిత్స పొందినట్లు సమాచారం. అయితే ఆయన మరణానికి సంబంధించిన పూర్తి వివరాలను డబ్ల్యూడబ్ల్యూఈ వెల్లడించలేదు.బ్రాన్సన్ రీడ్ మృతిపై డబ్ల్యూడబ్ల్యూఈ సహచరులు, పలువురు రెజ్లర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భార్య, కుమార్తెతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

న్యూజిలాండ్ పేస్ దెబ్బకు భారత్ కుదేలు

356 పరుగులకే కివీస్ ఆలౌట్.. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 116/6.. 240 పరుగుల వెనుకంజ



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు తీవ్ర ఒత్తిడిలో పడింది. క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 116 పరుగులు మాత్రమే చేసింది. దీంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 356 పరుగుల కంటే ఇంకా 240 పరుగుల వెనుకబడి ఉంది. ధ్రువ్ జురెల్ 7 పరుగులతో క్రీజులో ఉండగా, వాషింగ్టన్ సుందర్ 10 పరుగులకు చివరి బంతికి ఔటయ్యాడు.**కివీస్ ఇన్నింగ్స్‌కు బ్లుండెల్ అండ** రెండో రోజు ఆటను 246/5 స్కోరుతో ప్రారంభించిన న్యూజిలాండ్ మరో 110 పరుగులు జోడించి 356 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ బ్లుండెల్ భారత బౌలర్లకు గట్టి పరీక్ష పెట్టాడు. అతడు 211 బంతుల్లో 89 పరుగులు చేసి జట్టు స్కోరు పెరగడంలో కీలక పాత్ర పోషించాడు. టామ్ లాథమ్ 59, డెవాన్ కాన్వే 31, డారిల్ మిచెల్ 31, నాథన్ స్మిత్ 26, కైల్ జేమీసన్ 19 పరుగులతో రాణించారు. భారత ఫీల్డర్లు కీలక సమయాల్లో క్యాచ్‌లు వదిలేయడంతో కివీస్ బ్యాటర్లు అదనపు పరుగులు సాధించారు. **ఆకాశ్ దీప్ ఐదు వికెట్ల ప్రదర్శన** భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేసి 99 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్ రెండేసి వికెట్లు సాధించారు. అయితే ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో వచ్చిన కొన్ని క్యాచ్‌లను భారత ఫీల్డర్లు చేజార్చడం జట్టుకు ప్రతికూలంగా మారింది. దీంతో న్యూజిలాండ్ 300 పరుగుల మార్కును దాటి 356 పరుగుల గౌరవప్రదమైన స్కోరును సాధించింది.

ఆరంభంలోనే వికెట్ల పతనం 356 పరుగుల లక్ష్యంతో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ పరుగుల ఖాతా తెరవకుండానే మాట్ హెన్రీ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. అనంతరం దేవదత్ పడిక్కల్ 21 పరుగులు చేసి కైల్ జేమీసన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 17 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది.కేఎల్ రాహుల్ 25 పరుగులు, రిషభ్ పంత్ 23 పరుగులతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. పంత్ దూకుడుగా ఆడే ప్రయత్నంలో కైల్ జేమీసన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. రాహుల్ కూడా జట్టు స్కోరు 104 పరుగుల వద్ద వెనుదిరిగాడు. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ 60 బంతులు ఎదుర్కొని 10 పరుగులు చేసినప్పటికీ, రోజు చివరి బంతికి నాథన్ స్మిత్ బౌలింగ్‌లో టామ్ లాథమ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.**కివీస్ పేసర్ల ఆధిపత్యం** న్యూజిలాండ్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను కట్టడి చేశారు. కైల్ జేమీసన్ రెండు, జాకబ్ డఫీ రెండు వికెట్లు పడగొట్టగా, మాట్ హెన్రీ, నాథన్ స్మిత్ చెరో వికెట్ సాధించారు. మరోవైపు భారత బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోవడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 116/6తో నిలిచింది. ఇంకా నాలుగు వికెట్లు మాత్రమే చేతిలో ఉండటంతో మూడో రోజు ఆట భారత జట్టుకు అత్యంత కీలకంగా మారింది. ఫాలోఆన్ ముప్పు తప్పించుకోవాలంటే మిగిలిన బ్యాటర్లు భారీ భాగస్వామ్యాలు నెలకొల్పాల్సి ఉంది.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు పటిష్ఠ వైద్య ఏర్పాట్లు

278 ప్రత్యేక వైద్య బృందాల నియామకం..

అత్యవసర చికిత్సల కోసం 29 ఆస్పత్రుల గుర్తింపు



హైదరాబాద్ తెలంగాణ వేదికగా డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు వచ్చే క్రీడాకారులు, అధికారులు, సందర్శకులకు నిరంతర వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. క్రీడా పోటీల సందర్భంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించే విధంగా వైద్య బృందాలను సిద్ధం చేయాలని సూచించారు.యూత్ గేమ్స్ నిర్వహించనున్న స్టేడియాల్లో వైద్య సేవల ఏర్పాట్లపై శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులతో పాటు విధులు నిర్వహించే అధికారులు, పోటీలను వీక్షించేందుకు వచ్చే సందర్శకుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇందుకోసం స్పోర్ట్స్ అథారిటీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్రీడా పోటీల సమయంలో మైదానాల్లోనే తక్షణ వైద్య సేవలు అందించేందుకు 278 ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. పోటీల సందర్భంగా క్రీడాకారులకు గాయాలైనప్పుడు, అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు ఆలస్యం కాకుండా ఆస్పత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం 10 ప్రభుత్వ ఆస్పత్రులు, 19 ప్రైవేటు ఆస్పత్రులను గుర్తించారు. మొత్తం 29 ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.**ప్రారంభ వేడుకలకు విద్యార్థులను భారీగా తరలించాలి**ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభ వేడుకలకు ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులను భారీ సంఖ్యలో తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 11న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ప్రారంభ వేడుకలతో పాటు క్రీడా పోటీలు జరిగే సమయంలో సమీపంలోని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులను స్టేడియాలకు తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇందుకోసం ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థుల రవాణాకు తగిన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులు పాల్గొనే ఈ క్రీడా సంబరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను సమన్వయం చేస్తోంది. క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు, అత్యవసర వైద్య సేవలు కల్పించడంతో పాటు ప్రారంభ వేడుకలకు విద్యార్థులను భాగస్వాములను చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



సీత పాత్రతో నాలో కొన్ని మార్పులు వచ్చాయి: సాయి పల్లవి

దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కించిన 'రామాయణ' చిత్రంలో సీత పాత్ర పోషించడం తన జీవితంలో ఎంతో ముఖ్యమైన ప్రయాణమని ప్రముఖ నటి సాయిపల్లవి తెలిపారు. ఈ పాత్ర చేసిన తర్వాత తనలో వ్యక్తిగతంగా కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయని ఆమె పేర్కొన్నారు. 'వి ది ఉమెన్' కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ బర్ఖా దత్‌తో జరిగిన ముఖాముఖిలో సాయిపల్లవి ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

సీత పాత్ర తన జీవితాన్ని ఎలా ప్రభావితం చేసిందనే అంశంపై సాయిపల్లవి స్పందిస్తూ.. "నా జీవితం ఎప్పుడూ ఒక సినిమా నుంచి మరో సినిమాతో ముందుకు వెళుతూనే ఉంటుంది. అయితే, ప్రతీ పాత్ర వల్ల మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. అలాగే, సీత పాత్రతో నాలో కొన్ని వ్యక్తిగతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. వాటిని ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం లేదు. అవి అందరూ అర్థం చేసుకోవాల్సిన విషయాలు కూడా కావు" అని అన్నారు.అదే సమయంలో సీత లుక్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు, విమర్శలపైనా ఆమె నిర్మొహమాటంగా స్పందించారు. "సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో నాకు తెలియదు అనుకోవద్దు. సీతమ్మ పాత్రపై విమర్శలు నా దృష్టికి వస్తూనే ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అభిప్రాయాలు ఉంటాయి. వాటిని అభిప్రాయాలుగానే చూడాలి. వాటిని ఎదుర్కొని మరింత బలంగా మారాలి. ధైర్యాన్ని పెంచుకోవాలి. అప్పుడే ప్రపంచాన్ని ఎదుర్కోవచ్చు, ఆ విమర్శలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లొచ్చు. కేవలం అందానికే పరిమితమయ్యే పాత్రలు నాకు ఇష్టం ఉండదు. అలాంటి పాత్రలను నేను ఎంచుకోను. ఆ నిర్ణయమే సరైన దారి చూపిస్తుంది" అని సాయిపల్లవి స్పష్టం చేశారు. బాహ్య విమర్శలు మన అంతరంగాన్ని ప్రభావితం చేయకూడదని, లోపల బలంగా ఉన్నప్పుడే అనవసర శబ్దాలను పక్కనపెట్టి ముందుకు సాగగలమని ఆమె పేర్కొన్నారు.



'ఇడుపు కాయితం' నుంచి కొత్త పాట..


పల్లె సొగసుతో మెప్పిస్తున్న 'ఉల్లిపూల సీరే గట్టి'!

నటుడు ప్రియదర్శి, నాగదుర్గ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం' నుంచి 'ఉల్లిపూల సీరే గట్టి.. ఉత్తరాది సెరువే దాటి' అంటూ సాగే పాట శనివారం విడుదలైంది. అచ్చమైన తెలంగాణ కుటుంబ నేపథ్యంతో, పల్లెదనపు పరిమళాలు అద్దుకుని వచ్చిన ఈ పాట సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సంప్రదాయ భావోద్వేగాలతో సాగే ఈ గీతం ప్రస్తుతం సోషల్ మీడియాలో విశేషంగా అలరిస్తోంది.వంశీరెడ్డి దొండపాటి దర్శకత్వంలో పూర్తి స్థాయి ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి బన్నీ వాస్ వర్క్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను డిసెంబరు 11న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. సినిమా విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో తాజా పాటతో చిత్ర యూనిట్ ప్రచార జోరును మరింత పెంచింది.

'కాకా' రిలీజ్ డేట్‌పై క్లారిటీ..

వదంతులకు చెక్ పెట్టిన చిత్రబృందం

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 'కాకా' చిత్రబృందం శుభవార్త అందించింది. సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా వస్తున్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారమే వచ్చే ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు స్పష్టం చేసింది.సినిమా విడుదల వాయిదా పడొచ్చంటూ ప్రచారం జరగడంతో, దానికి ముగింపు పలికేందుకు చిత్రబృందం ఈ ప్రకటన చేసింది. ఈ సందర్భంగా చిరంజీవి 'కాకా' లుక్‌లో ఉన్న ఒక కొత్త ఆన్-లొకేషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో ఆయన దర్శకుడు బాబీ కొల్లి, రచయిత కోన వెంకట్‌తో కలిసి ఏదో విషయాన్ని నిశితంగా గమనిస్తున్నట్లు కనిపిస్తున్నారు. దీంతోపాటు, సినిమా నుంచి మొదటి పాటను త్వరలోనే విడుదల చేయనున్నట్లు ప్రకటించి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది.'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజా ప్రకటనతో సంక్రాంతి బరిలో మెగాస్టార్ సినిమా రాక ఖాయమవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.







సాత్విక.. నువ్వు కచ్చితంగా పెద్ద స్టార్ అవుతావ్ : ఎస్ఎస్ రాజమౌళి

ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, నూతన నటి సాత్విక వీరవల్లిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆమె భారత చిత్ర పరిశ్రమలో కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుందని జోస్యం చెప్పారు. పవన్ సాదినేని దర్శకత్వంలో వచ్చిన 'ఆకాశంలో ఒక తార' చిత్ర సక్సెస్ సెలబ్రేషన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరైన రాజమౌళి ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాతోనే సాత్విక కథానాయికగా పరిచయమైంది.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులు ఏ భాషా నటినైనా ఆదరిస్తారు. కానీ, మనసులో ఎక్కడో ఒకచోట ఓ తెలుగు అమ్మాయి పెద్ద స్టార్ అవ్వాలని కోరుకుంటాం. శ్రీదేవి, జయప్రద, జయసుధ వంటి గొప్ప నటీమణులను మనం చూశాం. మళ్లీ ఆ స్థాయికి చేరే మరో తెలుగు నటి రావాలని ఆశిస్తాం. ఇప్పుడు సాత్విక వీరవల్లి వచ్చింది" అని అన్నారు. సాత్విక వైపు చూస్తూ, "నువ్వు భారత చిత్ర పరిశ్రమలో చాలా పెద్ద స్టార్ అవుతావు, అందులో సందేహం లేదు! మా కోసం త్వరగా తెలుగు నేర్చుకో" అని ఆయన సూచించారు.'ఆకాశంలో ఒక తార' చిత్రాన్ని మనసును హత్తుకునే సినిమాగా అభివర్ణించారు. దుల్కర్ సల్మాన్ ప్రమేయం లేకుండా ఈ సినిమా ఇంతగా ప్రేక్షకులకు చేరేది కాదని, ఆయన తన భుజాలపై సినిమాను మోశారని కొనియాడారు. దర్శకుడు పవన్ సాదినేని కృషిని, గుణ్ణం గంగరాజు అందించిన సంభాషణలు, స్క్రీన్‌ప్లేను జక్కన్న ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. చిత్రంలోని శ్రుతి హాసన్, రుహానీ శర్మ, ఇతర నటీనటుల నటనను కూడా రాజమౌళి ప్రశంసించారు. పాన్ ఇండియా దర్శకుడి నుంచి వచ్చిన ఈ మాటలు ప్రస్తుతం ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.



మీనాక్షి చౌదరి టాలీవుడ్‌లో మళ్లీ బిజీ

టాలీవుడ్‌లో మీనాక్షి చౌదరి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మంచి విజయాలను సొంతం చేసుకోవడంతో టాప్ హీరోయిన్‌గా ఒక ఊపు ఊపుతుందని అంతా భావించారు. కట్ చేస్తే ఆమె సినిమాల సంఖ్య ఒక్కసారిగా పడిపోయింది. 2024 లో మీనాక్షి నుంచి ఏకంగా అరడజను సినిమాలు వచ్చాయి. ఆ సినిమాల్లో ఎక్కువ శాతం ఆమెకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. ఆ తర్వాత ఏడాది అంటే 2025 లో సంక్రాంతికి వస్తున్నాం సినిమా తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషించడంతో పాటు, కామెడీ చేసి నవ్వించింది. అయినా కూడా మీనాక్షి చౌదరికి లక్ కలిసి రాలేదు. సంక్రాంతి హిట్ ఆమెకు కలిసి రాలేదు. 2025లో మరే సినిమాను ఆమె చేయలేదు. ఆ ఏడాది మరే సినిమాతో ఆమె రాలేదు. 2026లో అనగనగా ఒక రాజు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కూడా కామెడీతో మెప్పించింది, కానీ మీనాక్షికి కలిసి రాలేదు. వృశకర్మ సినిమాతో... మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా ఈ ఏడాది మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నాగ చైతన్య హీరోగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందిన 'వృశకర్మ' తో మీనాక్షి తన అదృష్టం పరీక్షించుకోబోతుంది. ఈ సినిమా ట్రైలర్ లో మీనాక్షి లుక్ ఆసక్తికరంగా ఉంది. ఒక సీరియస్ ఖపాత్రను ఈమెతో దర్శకుడు చేయించినట్లుగా ఉన్నాడు. కనుక తప్పకుండా వృశకర్మ సినిమాతో మీనాక్షి చౌదరికి మంచి పేరు వస్తుందని ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ఆమె అభిమానులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో మీనాక్షి పాత్ర గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. తప్పకుండా ఈ సినిమాతో మీనాక్షి చౌదరి మరిన్ని సినిమాలను దక్కించుకుంటుందనే విశ్వాసంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. వృశకర్మ వచ్చిన తర్వాత కొత్త సినిమాలకు సైన్ చేస్తాను అంటూ ఇటీవల ఒక చిట్ చాట్ సందర్భంగా సన్నిహితులతో మీనాక్షి చెప్పినట్లు సమాచారం.నాగ చైతన్య సినిమాలో మీనాక్షి చౌదరి... వృశకర్మ కాకుండా మీనాక్షి చౌదరి ఒక తమిళ సినిమాను చేస్తుంది. కార్తీ 30 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్నట్లుగా గతంలో ప్రకటన వచ్చింది. చాలా రోజులుగా ఆ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. మీనాక్షి చౌదరి సైతం సోషల్ మీడియాలో కానీ, ఇంటర్వ్యూల్లో కానీ ఆ విషయం గురించి ఇప్పటి వరకు చెప్పలేదు. దాంతో ఆ సినిమా ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613